# అడల్ట్స్ ఓన్లీ కథ



# ప్రతీక్ష

''ఎవర్నయినా ప్రేమించావా?''

డిన్నర్‌కని రెస్టారెంట్‌కి వచ్చి రిజర్వ్ చేసిన టేబిల్ దగ్గర కూచుని మెనూ కార్డు చూస్తున్న రవీంద్ర కిది ఎదురు చూడని ప్రశ్న.

''నన్నేనా'' అన్నట్టు ప్రశ్నార్ధకంగా చూశాడు.

ఎదురుగా మధు, సుధ నవ్వుతున్నారు.

''నిన్నే...ఎవర్నయినా ప్రేమించావా?'' సుధ రెట్టించి అడిగింది.

తల అడ్డంగా ఊపుతూ..''లేదు'' అన్నాడు.

''నేన్నమ్మను..'' బల్లగుద్ది మరీ చెప్పింది సుధ. ''ఆరడుగుల అందగాడివి. ఇంజినీరింగ్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్‌వి. మల్టీనేషనల్ కంపెనీలో నెలకి 'ల'కారం దాకా సంపాదన. మూడేళ్ళుగా ఉద్యోగం వెలగ పెడుతున్నావ్. నువ్ ప్రేమించదగిన అమ్మాయి నీకు దొరకలేదంటే నన్ను నమ్మమంటావా?'' అతని కళ్ళలోకి సూటిగా చూస్తూ కొంటెగా అడిగింది సుధ.


''నువ్వు నమ్మినా నమ్మకపోయినా ఇది మాత్రం నిజం. నేనింతవరకూ ఎవర్నీ ప్రేమించలేదు'' అనేసి మళ్ళీ మెనూ కార్డు చూడ్డంలో నిమగ్నుడయిపోయాడు.

రవీంద్ర, సుధ, మధు. ముగ్గురూ చిన్ననాటి స్నేహితులు. ఎలిమెంటరీ స్కూలు నుంచి ఇంజినీరింగ్ కాలేజీ వరకూ కలిసి చదువుకున్నారు. డిగ్రీ తర్వాత పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోసం అమెరికా వెళ్ళాడు రవీంద్ర.

మధు, సుధ ఇండియాలో ఎమ్‌బీయే చేసి ఇద్దరూ ఒకే కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. రెండేళ్ళక్రితం పెళ్ళి చేసుకుని ఒకే ఇంట్లో కాపురం చేస్తున్నారు.

రవీంద్ర ఇండియాకొచ్చి, ఒక అమెరికన్ కంపెనీలో ఇండియన్ ఆపరేషన్స్‌కి డైరెక్టర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు.

పరంధామయ్య, ఇందిరమ్మ దంపతులకు ఒకే ఒక్క సంతానం రవీంద్ర. ఎజి ఆఫీసులో అకౌంటెంట్‌గా పనిచేసి ఈమధ్యనే రిటైరయ్యారు పరంధామయ్యగారు. రవీంద్రనో ఇంటివాడిని చేసి, పుట్టే పిల్లల్ని ఆడించుకుంటూ కాలం వెళ్ళబుచ్చాలని ఆ దంపతుల కోరిక.



దసరా

రవీంద్రేమో పెళ్ళికి సుముఖం చూపించడం లేదు. అమెరికా నుంచి ఇండియాకి రాగానే పెళ్ళి మాట ఎత్తారు. ఇప్పుడే వచ్చాను కదా, తొందరేముంది అన్నాడు. సరేలే అనుకున్నారు. సంవత్సరం తర్వాత మళ్ళీ పెళ్ళి మాట ఎత్తారు.

మళ్ళీ అదే సమాధానం వచ్చింది. ''ఉద్యోగంలో సెటిలవ్వనివ్వండి. అప్పుడే నాకేమంత వయసు మీరిందని మీరింత తొందరపడుతున్నారు.''

ఏ పెళ్ళీడు అమ్మాయి కనిపించినా, ఈ పిల్ల కోడలవుతే ఎంత బావుంటుందో అనుకునేవారు. ఏ పసికందుని చూసినా కలత చెందేవారు. తమకా అదృష్టం ఉందో లేదోనని.

మొదట్లో నెలకోసారి తర్వాత్తర్వాత వారానికోసారి, ఈమధ్య రోజూ పెళ్ళి ఊసు ఎత్తటం, విన్న సమాధానమే వినటం ఆ దంపతులకు నిత్య చర్యైపోయింది.

ఓ సాయంత్రం ఆ దంపతులిద్దరూ మధు ఇంటికెళ్ళి, వాళ్ళిద్దరి ముందూ తమ గోడు వినిపించారు. చిన్నప్పట్నించీ తెలియడంవల్ల వాళ్ళతో ఏ అరమరికల్లేకుండా తమ బాధను పంచుకున్నారు.

పరంధామయ్యగారు చెప్పారు ''మీ ఇద్దరూ వాడికి చాలా క్లోజు కదా. వాడితో మాట్లా

దండి. వాడి మనసులో ఏముందో తెలుసుకోండి. మేం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.''

''సుధా..ఇలా రావమ్మా..'' ఇందిరమ్మగారు సుధని పిలిచారు.

''ఏమిటి ఆంటీ..'' అంటూ దగ్గరకొచ్చింది.

''ఇలా..రామ్మా..కూచో'' సుధ భుజం మీద చేయి వేసి తన ప్రక్కనే కూచోపెట్టుకుంది.

## కొత్తపంథా

**పాకిస్తాన్ నటి మీరా ఇప్పుడు స్వదేశంలో తన ప్రతిభని చాటుకోవాలని ఉందంటోంది. తన కొత్తచిత్రం 'నజర్' మనదేశంలో అంతగా ప్రేక్షకాదరణ పొందకపోవడంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శించి విమర్శకుల ప్రశంసలు సైతం అందుకోవడానికి తనవంతు ప్రయత్నం చేస్తోంది. త్వరలో పాకిస్తాన్‌లో ఇంటర్నేషనల్ ఫెస్టివల్ జరగనుండడంతో ఇప్పటినుంచే ఆమె పావులు కదుపుతోంది. ఇందుకోసం మహేష్‌భట్ కూడా ప్రయత్నాలు చేస్తున్నట్టు వినికిడి. రెండుదేశాల మధ్య దౌత్యపరంగా ఉద్రిక్త పరిస్థితులున్నా ఈచిత్రం మంచి స్ఫూర్తినిచ్చేదిగా చేయాలని ఆమె అనుకుంటోంది.**

''వాడిని..కనుక్కో..అమెరికాలో ఏ తెల్లమ్మాయినయినా ఇష్టపడ్డాడేమో? అలా అయితే మా అభ్యంతరం లేదని చెప్పమ్మా. వాడిష్టపడి ఓ ఇంటివాడయితే మాకదే పదివేలు..''

ఇందిరమ్మగారి మాటలు గుర్తుకు వచ్చాయి సుధకు.

సుధ మళ్ళీ అడిగింది. ''అమెరికాలో..ఎవర్నయినా ప్రేమించేవా? అలాంటిదేదయినా ఉంటే చెప్పు. అంకుల్‌కి మేం నచ్చచెపుతాం..''

''సుధా..అలాంటిదేమీ లేదు. నేను ఎవర్నీ ప్రేమించలేదు. అలా ఎవర్నయినా ప్రేమిస్తే మీకు కాకుండా...ఇంకెవరితో చెప్పుకుంటాను?''

మాటల మధ్యలో అన్నాడు మధు ''పోనీ...ఎవర్నయినా కామించావా?'' సుధ మధు వేపు కోపంగా చూసింది. ఇదేం ప్రశ్న అన్నట్టు.

''చాలా మందిని...''

జవాబు విని ఖంగు తిన్నారిద్దరూ ''అయితే..ఇంకేం. పెళ్ళి ఎందుకు చేసుకుంటారో, పెళ్ళి తర్వాత ఏం చేస్తారో, అన్నీ అనుభవం మీద తెల్సుకున్నావన్నమాట. నువ్వెందుకు పెళ్ళి వద్దంటున్నావో నాకు తెలిసిపోయింది'' మధు అన్నాడు.

''ఆపు..ఆపు..నీ ఇమాజినేషన్ ఇంతటితో ఆపు. నేను కామించానని చెప్పానుగానీ..రమించానని చెప్పలేదుగా'' నవ్వేడు రవీంద్ర.

ఇక కలుగచేసుకోకపోతే ఈ సంభాషణ ఎటువేపు దారితీస్తుందో ఊహించిన సుధ అరిచినంత గట్టిగా అంది. ''స్టాపిట్''

ఇద్దరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సుధ సీరియస్‌గా చెప్పసాగింది. ''జోక్స్‌కిది సమయం కాదు. ప్రతి వాళ్ళకీ జీవితానికో తోడు అవసరం. ఆ తోడు పెళ్ళి ద్వారా అయితే..దానికో నైతికత...స్టెబిలిటీ..సోషల్ సాంక్షన్..అన్నీ వుంటాయి. పెళ్ళికానితోడు..ఒన్ నైట్ స్టాండ్ లాంటిది. దానికి ప్రేమ, ఎఫెక్షన్, కమిట్‌మెంట్..అలాటివేవీ ఉండవ్. పెళ్ళికాకుండా కలిసి బ్రతకడం ఏ అమెరికాలోనో అయితే పర్వాలేదు కానీ ఇండియన్ కల్చర్‌కి వ్యతిరేకం''

ఇంకా ఏదో చెప్పబోతున్న సుధని ఆపాడు రవీంద్ర.

''ఇండియాలో...పెళ్ళయినవాళ్ళు పక్కదార్లు తొక్కరంటావా?''

''అనను. పక్కదార్లు తొక్కటాన్ని ప్రతి కల్చర్ వ్యతిరేకిస్తుంది. ఇండియాలో అయితే...ఇల్లు..సంసారం...పిల్లలు..ఈ జీవితం ఓ రహదారి లాంటిది. ఎన్ని పక్కదార్లు తొక్కినా తొంభై శాతం..రహదారి వేపే మొగ్గుతారు. చివర్న..''

''నీ... వాదన ఒప్పుకుంటాను. కానీ మనం ఇప్పుడు ఆలోచించవలసిన విషయం వేరే ఉంది. అది మన రవీంద్ర పెళ్ళి'' అన్నాడు మధు.



''అవునవును. ఇక నువ్వు చెప్పు రవీంద్రా..'' అంది సుధ రవీంద్ర వేపు వేలు పెట్టి చూపుతూ.

''నేనేం చెప్పాలి'' కంగారుగా అన్నాడు రవీంద్ర.

సూటిగా అడిగితే సరైన సమాధానం రాదనుకున్న మధు ఇలా అడిగాడు. ''రవీంద్రా..అయితే పెళ్ళి చేసుకో కూడదన్న నిర్ణయం తీసుకున్నావన్నమాట..''

''అలాటిదేం లేదే..'' చటుక్కున జవాబు చెప్పాడు రవీంద్ర.

''ఇది..చాలా పాజిటివ్ డెవలప్‌మెంట్'' చప్పట్లు చరుస్తూ అంది సుధ.

''అంటే..పెళ్ళికి నీ అభ్యంతరం ఏమీ లేదన్నమాట'' క్రాస్ ఎగ్జామిన్ చేసే లాయర్‌లా అన్నాడు మధు.

''లేదు''

''అయితే..ఎందుకాలస్యం''

''దేనికి?''

''పెళ్ళికి''

''ఎవరికి''

''ఎవరికేమిటి..నీకే..''

''ఎవరితో?''

''నీకు తెలీదా?''

''తెలీదు''

''అయితే మమ్మల్ని చూడమంటావా?''

''ఓ..కె.''

ఇది విన్న మధు ఒక్కసారిగా నవ్వాడు. పెద్ద ఘనకార్యం చేసినవాడిలా.

సుధ మళ్ళీ అడిగింది. ''నీకెలాంటి

అమ్మాయి కావాలి?''

''ఈ ప్రశ్నకు...నేనేం జవాబు చెప్పగలను? బహుశా ఎవరూ చెప్పలేరేమో? మీకు నచ్చిన అమ్మాయిని చూపించండి. కెమిస్ట్రీ క్లిక్ అయితే...ఇద్దరూ ఇష్టపడితేనే పెళ్ళి..ఇంకో విషయం ఆ అమ్మాయి మా అమ్మానాన్నలకి కూడా నచ్చాలి''


''సరే లేవోయ్.. వాళ్ళకు నచ్చిన అమ్మాయినే నీకు పరిచయం చేస్తాను.''

అప్పటికే టేబిల్ మీదున్న సూప్ చల్లారిపోయింది. దాన్ని పక్కకు నెట్టేసి మెయిన్‌కోర్స్‌కి ఆర్డరు చేశారు.

★ ★ ★

నాలుగు రోజులు గడిచిన తర్వాత ఓ...ఆదివారం.

ప్రొఫెసర్ శ్రీనివాసరావుగారి




అమ్మాయిని చూద్దామని వచ్చారు పరంధామయ్య దంపతులు. కూడా వచ్చారు మధు, సుధ, రవీంద్ర.

అందర్నీ సాదరంగా ఆహ్వానించారు శ్రీనివాసరావుగారు. పరిచయాలయాక అందరూ సోఫాల్లో కూచుని మాట్లాడుకోసాగారు.

ఇందిరమ్మగారు సోఫాలో కొద్దిగా అసహనంగా కదిలింది. పరంధామయ్యగారి చెవి కొరికింది. ఎవరికీ వినబడనట్టుగా...''అమ్మాయిని పిలవమని చెప్పండి''

ఇది గమనించిన శ్రీనివాసరావుగారు అన్నారు. ''అరుంధతీ..వెళ్ళి అమ్మాయిని రమ్మను'' అరుంధతి లేచేలోపలే, లోపల్నించి వినపడింది.

''వస్తున్నా..డాడీ..''

అందరూ ఆ ధ్వని వినపడిన దిక్కుకేసి చూశారు. నవ్వుతూ వచ్చింది ఓ అమ్మాయి. ''హలో..ఎవ్విరిబడీ..ఐ యామ్ సరోజ..'' అంటూ.

గులాబీ రంగు చీరలో చాలా అందంగా కనిపించింది సరోజ. ఏదో పుస్తకంలో చదివిన వర్ణన గుర్తుకొచ్చింది రవీంద్రకి.

'చేపల్లాంటి...కళ్ళు..సంపెంగ లాంటి నాసిక గులాబీ రంగు పెదవులు. జంట బత్తాయి పళ్ళను మరిపించే స్తన ద్వయం. పిడికిట నిమిడే నడుం. విశాలమయిన జఘనం.'

''హల్లో..'' మళ్ళీ వినిపించింది.

''హల్లో...ఐయామ్ రవీంద్ర'' సూటిగా చూశాడు. ఈ అమ్మాయినెక్కడో చూసిన గుర్తు. ''మీరు..?''

''మీరు...?'' సరోజ కూడా ఒక్క నిముషం ఆగింది. తర్వాత గుర్తుకు తెచ్చుకుని ''మీరా..? ఆరోజ..వెరీ...వెరీ..సారీ..'' అంది.

రవీంద్రకు ఆరోజు చటుక్కున గుర్తుకు వచ్చింది. ఓరోజు సాయంత్రం స్నేహితుల్తో కలిసి ఎగ్జిబిషన్ వెళ్ళారు. క్యాంటీనుకు దగ్గరగా వేడి సూప్ తాగుతూ నిలబడ్డారు. ఇంతలో ఎక్కడ్నించో ఓ బంతిలాంటిది వచ్చి కప్పు మీద పడి, వేడి సూపంతా దగ్గర్లో ఉన్న సరోజపై ఒలికిపోయింది. సరోజ ఒక్కసారిగా విరుచుకుపడింది. ''యూ మేనర్‌లెస్ బ్రూట్...అమ్మాయిలను చూడగానే..చేతులు ఒణుకుతాయా..చేతిలో ఏదుంటే..అది ఒలకపోస్తారా?'' ఇంకా ఏదో తిడుతూనే ఉంది.

''వెరీ..వెరీ..:సారీ..పొరపాటయి

Advt

## SEXOLOGY

Sidda R.C.No.029

## పురుషుల బలహీనానికి మూలిక వైద్యము

పూర్వకాలంలో జ్ఞాన సిద్ధులు సేకరించిన అమూల్యమైన మూలికలను సేకరించి వాటిని వాటి ప్రభావాన్ని తెలుసుకొని పరిశీలించిన మీదట అటు శరీరములోని బలహీనాన్ని, బాధలను, మనోవ్యాధిని దూరం చేయుటకు మీకు సరికొత్త నూతన మూలిక అందిస్తున్నాము. పురుషులు బలహీనానికి కారణాలు హస్త ప్రయోగము, ఎక్కువ వయస్సు ఆడవారితో సంబంధము, హోమో అలవాటు, మధుమేహం, మద్యము, మత్తుపదార్థాలు, ఇంట్లో వాతావరణము, అలర్జి, సుగర్, ఈ కారణాల వలన జరుగుతాయి. ఎటువంటి మూలికలు వాడతామో మీకు తెలియజేయుచున్నాము. అవి పన్నీరు గట్ట, అశ్వగంధ, అదివ్యను, వస, పురి జింజ, దానున చెట్టు, మదన కామకు, కుంకుమపువ్వు, మునగకాయ, అక్రోట్, మదన గింజలు, అడిలి, రత్తన పురుష, అగరు, కారకాయ, బ్రహ్మిచెట్టు, ఎస్టిమదు ఇటువంటి మూలికలతో ఇంకా ఎన్నో మూలికలు కలిపి తయారుచేసి మీకు అందిస్తున్నాము.

**1. స్థంభించిన అంగానికి బలము చేయడానికి:-** కాళ్లు చేతుల బలహీనము, సెక్స్‌పై విరక్తి కలగడము, కళ్ళుమంట, అంగము స్థంభించి వాడిపోవడము, మనసులో సంకోచము, భయము, గుండె దడ వీటిని దూరము చేయడానికి 48 రకాల మూలికలతో తయారు చేసినవి.

మగ కామ వర్ధిని లేహ్యము: చూర్ణము, క్యాప్సుల్స్ మరియు ఆయిల్-

**2. తొందర స్ఖలనం:-** చెంపలు లోనికి పోవడము, కళ్ల చుట్టు నల్లపడడం, నిద్రలో గాని మూత్రము ద్వారా గానీ వీర్యము వెలువడుతుంది. ఒంటిలో బలహీనము, తొందరలోనే వీర్యము స్ఖలనం అయిపోవడం ఇటువంటి ఇబ్బందులను దూరం చేయడానికి 46 రకాల మూలికలతో తయారుచేసినది.

మన్మధ కామేశ్వర లేహ్యము: సువర్ణము, సుద్ద క్యాప్సుల్

**3. వీర్యములో జీవశక్తి పెరగడానికి:-** వీర్యములో జీవశక్తి లేకపోవడము వలన సంతానము కలగక పోవడము ఇటువంటి ఇబ్బందులను దూరం చేసి సంతానప్రాప్తికి దోహదం చేస్తుంది. దీనిని 43 రకాల మూలికలతో తయారుచేసినది.

ధన్వంత్రి దాదుబస్టి లేహ్యము: చూర్ణము, సుద్ద క్యాప్సుల్స్

**4. స్త్రీలకు ప్రత్యేక మందు:-** ప్రసవము వలన ఇంకా కొన్ని కారణాలవల్ల మెత్తబడిపోయిన స్త్రీల మర్మానికి, గట్టితనం ఇస్తుంది. 12 రకాల మూలికలతో తయారు చేసినవి.

**శ్రీశక్తి మందు:** క్యాప్సుల్స్ మరియు ఆయిల్

వాడిన 10 రోజులలోనే మీకు తేడా కనబడుతుంది. ఇంగ్లీషు మందులలాంటివి కావు. మూలికలు మన శరీరములోని సూక్ష్మాలను శుభ్రము చేసి మనస్సుకు మన శరీరానికి బలము చేకూర్చి కొత్త మనిషిగా తయారుచేస్తుంది.

పూర్తి వివరాలకు ఈ క్రింది అడ్రస్సును ఫోను ద్వారా సంప్రదించగలరు.

**Ph.No.04294-225407, Cell No.9443042071.**

9a.m. to 7p.m.

మా అడ్రస్సు

K.Prakash, B.S.M.S.
K.P. Hospital & Pharmaceuticals
Bavani Main Road, Perundurai P.O.
Erode District
Tamil Nadu-638 052.

పోయింది'' అనేసి తప్పుకున్నాడు. మళ్ళీ ఆ అమ్మాయి ఇలా ఎదురవుతుందని అనుకోలేదు. చాలా ఇబ్బందిగా ఫీలయ్యాడు.

అది గమనించిన సరోజ నవ్వుతూ అంది. ''రవీంద్రగారూ..ఆరోజు..తప్పు మీది కాదు. మీరెళ్ళిన తర్వాత తెలిసింది. ఏ కుర్రాడో విసిరిన బంతి మీ కప్పు మీద పడిందని..సారీ చెబుదామని చూశాను. అప్పటికే మీరెళ్ళిపోయారు. వెరీ..వెరీ..సారీ..''

ఆ మాటలకి వాతావరణం కొద్దిగా లైటయింది.

''అంటే..మీకిద్దరికీ ముందే పరిచయమున్నదన్న మాట!'' అంది సుధ.

జవాబుగా చెప్పింది సరోజ. ''లేదండీ..మేం పరిచయం కాని అపరిచితులం..ఇప్పటిదాకా..'' ఆ మాటలకే అందరూ నవ్వారు.

కాసేపు పిచ్చాపాటీ మాటాడుకున్నారు.

సరోజ లేస్తూ అంది ''రవీంద్ర గారూ..రండి..అలా బయటకెళ్దాం''

''పదండి..'' లేచాడు రవీంద్ర. పరంధామయ్య గారు అంగీకారంగా తలవూపారు.

అరగంట తర్వాత లోపలికొచ్చారు. అందరూ వాళ్ళవేపు చూశారు ఏం చెప్తారేమోనని. వాళ్ళు ఏమీ మాట్లాడలేదు. వెళ్ళి తమ తమ చోట్లలో సోఫా మీద కూచున్నారు.

ఆ ఇద్దరూ పెళ్ళికి ఒప్పుకుని ఆ అమ్మాయి కోడలిగా వస్తే ఎంత బావుంటుందోనని పరంధామయ్య దంపతులు అనుకున్నారు. కాసేపు భరించరానంత మౌనం.

ఇంతలో సరోజే చొరవతీసుకుని అంది. ''ఓకే..రవీంద్రా..మనం మళ్ళీ కలుద్దాం. నేను ఫోను చేస్తాను..నీకు''

అందరూ లేచారు. సెలవు తీసుకుని బయలుదేరారు పరంధామయ్య గారు.

ఇంటికెళ్ళేంత వరకూ కార్లో ఎవరూ మాట్లాడలేదు. అందరూ ఎవరి ఆలోచనల్లో వారు ఉన్నారు. అరగంట పరిచయం తర్వాత ఆఖర్న వాళ్ళిద్దరి మధ్య ఏకవచన ప్రయోగం గమనించింది సుధ. అదొక పాజిటివ్ సిగ్నల్.

నాలుగు రోజుల తర్వాత ఫోను వచ్చింది రవీంద్రకు. ఆ శనివారం సాయంత్రం, సరోజ స్నేహితురాలింట్లో ఓ చిన్న పార్టీ. పార్టీకి సుధనీ, మధునీ కూడా తీసుకురమ్మని ఆ ఫోను సారాంశం.

శనివారం సాయంత్రం అనుకున్న టైముకి అందరూ కలిశారు.

అందర్నీ పేరు పేరునా పరిచయం చేసింది సరోజ.

''ఈవిడ..ఇందుమతి.. ఈ ఇంటి ఓనర్..మన హోస్ట్. నా బెస్ట్ ఫ్రెండ్. సహారా ఎయిర్ లైన్స్‌లో కస్టమర్ రిలేషన్స్ మేనేజరు. హస్బెండ్. ఎయిర్ ఇండియాలో పైలట్..ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు..''

రవీంద్ర నమస్తే చెప్పాడు. పరిచయాలు కొనసాగాయి.

''ఇతను..అనురాగ్..నా కజిన్..ఈవిడ మిసెస్ అనురాగ్..ఇద్దరూ..సత్యంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్స్..''

అందరి పరిచయాలయాక చెప్పింది ఇందుమతి. ''ఇక ఆలస్యం దేనికి..మొదలుపెట్టండి..బార్ కౌంటర్‌లో డ్రింక్స్..అవీ వున్నాయి. ప్లీజ్..హెల్ప్..యువర్ సెల్ఫ్''

మగాళ్ళందరూ విస్కీగ్లాసులు తీసుకున్నారు. ఆడవాళ్ళు కొందరు వైన్ తీసుకుంటే మరికొందరు సాఫ్ట్ డ్రింక్స్ తీసుకున్నారు.

''మీ చేయి ఖాళీగా ఉందేం?'' రవీంద్రని అడిగింది ఇందుమతి.



''నేను విస్కీ తీసుకోను. బీర్ ఈజ్ ఓకే''

''అయామ్ సారీ..నేను బీరు తెస్తాను'' అంటూ ఫ్రిజ్ వేపు నడిచింది ఇందుమతి.

బీర్ గ్లాస్ తీసుకుని అందరి వేపు నడిచాడు రవీంద్ర ''చీర్స్'' అంటూ.

అందరూ కూచుని ఇండో పాక్ క్రికెట్ గురించి మాట్లాడుకోసాగారు. వన్‌డే సిరీస్‌లో ఇండియా ఎందుకు ఓడిపోయిందో వివరంగా విశ్లేషిస్తున్నాడు మధు. అందరూ ఆసక్తిగా వింటున్నారు.

రవీంద్ర, సరోజ, బాల్కనీ వేపు వెళ్ళారు. ఇందుమతి అందర్నీ పలకరిస్తూ ఎవరికేం కావాలో చూసుకుంటోంది.

అరగంట తర్వాత సెకెండ్ రౌండ్ మొదలయింది. ''యువర్ సెకెండ్ రౌండ్'' అంటూ ఇంకో గ్లాసు రవీంద్ర చేతికిచ్చింది ఇందుమతి.

## హేపీ సున్!

**ఎప్పుడూ షూటింగ్‌లతో బిజీగా ఉన్నా ఒక్కోసారి కొన్ని ఎంటర్‌టైన్‌మెంట్స్ మనసుకి కొత్త ఉత్సాహాన్నిస్తాయి. కల్పనాలాజ్మి చిత్రంలో నటిస్తున్న సుస్మితాసేన్ ఇప్పుడు బిజీగా ఉంది. షూటింగ్‌లతో పాటూ ఆమె ఇప్పుడు క్లబ్‌లలో ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేస్తోంది. డ్యాన్స్‌లతో అందర్నీ అలరిస్తోంది. ఇదంతా ఒకటైతే తన పెంపుడుకూతురు రెనీనీ స్వయంగా తయారు చేసి స్కూల్‌కి పంపడం కూడా ఆనవాయితీగా మారింది. కూతురు చెప్పే కబుర్లు, షూటింగ్‌లు ఆమెని ఫన్‌గా మార్చేశాయి.**

ఈసారి బీర్ టేస్ట్..కొద్దిగా డిఫరెంట్‌గా అనిపించింది రవీంద్రకు.

అందరూ మూడో రౌండ్‌కి వచ్చినా, రవీంద్ర మాత్రం రెండో రౌండ్‌కే అంతం పలికాడు. కొద్దిగా తలనొప్పిగా ఉంటే..కళ్ళు మూసుకుని సోఫాలో కూచున్నాడు.

''ఆర్ యూ ఓ..కే? ఎనీ ప్రాబ్లమ్?'' అంటూ వచ్చింది సరోజ.

''కాస్త తల నొప్పిగా ఉంది'' చెప్పాడు.

ఇంతలో ఇందుమతి వచ్చింది ''కాసేపు రిలాక్స్ అవండి. పైన గెస్ట్ రూమ్ ఉంది''

నిజానికి తల పగిలిపోతోంది. పార్టీని డిస్టర్బ్ చేయకుండా ఇందుమతి చూపించిన వేపు నడిచాడు

రవీంద్ర.

రూమ్‌లో ఏ.సి. ఆన్ చేసి ఉంది. లైట్ ఆఫ్ చేసి బెడ్ మీద తలవాల్చాడు రవీంద్ర. మగతగా నిద్రలోకి జారుకున్నాడు.

కొంచెం సేపయాక లైట్ ఆన్ చేసిన శబ్దం. కళ్ళు మూసుకునే ''ఎవరు?'' అన్నాడు.

''నేను..సరోజను..బాత్‌రూంకెళ్ళాలి..సారీ..''

''ఇట్సాల్ రైట్...'' అంటూ పక్కకు తిరిగి పడుకున్నాడు. కళ్ళు మూసుకుని పడుకున్నా నిద్ర పట్టలేదు రవీంద్రకు. గదిలో శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. గాజుల శబ్దం. చీర విప్పుతున్నట్టుగా..చీర రెపరెపల శబ్దం. మంచం మీదికి చీర విసిరేసిన శబ్దం. లంగా బొందు విప్పుతున్నట్టు. లంగా మంచం మీద పడిన శబ్దం. ఇదంతా పరమ అసహ్యంగా ఉంది రవీంద్రకు. ఇంతలో బాత్‌రూంలోకెళ్ళి తలుపేసుకున్న శబ్దం వినిపించింది. ఒక్క ఉదుటన లేచాడు రవీంద్ర. మంచం మీద..చీర..లంగా..బ్రా..వగైరాలు పడున్నాయి. క్రిందికెళ్ళేసరికి సుధ, మధు..కనిపించారు. ఏదో మాట్లాడుకుంటూ..నవ్వుకుంటున్నారు.

''తలనొప్పిగా ఉంది. నేనింటికెళ్తున్నాను. ఎంజాయ్ యువర్‌సెల్ఫ్'' అనేసి బయటకు నడిచాడు.

★ ★ ★

ఆదివారం సాయంత్రం స్వీట్స్ పట్టుకుని పరంధామయ్యగారింటికి వచ్చారు మధు, దంపతులు. సరోజ పెళ్ళికంగీకరించిందనీ, పరంధామయ్య దంపతుల సంతోషం అంతా ఇంతా కాదు.

ఇంతలో క్రిందకి వచ్చాడు రవీంద్ర. స్వీట్స్ ఇస్తూ అసలు విషయం చెప్పాడు మధు.

''సారీ..నాకీ పెళ్ళి ఇష్టం లేదు'' రవీంద్ర మాటలు విని అందరూ నిశ్చేష్టులయ్యారు. ఎవరి నోటా మాట రాలేదు. రవీంద్ర నోటి నుంచి ఇలాంటి జవాబు వస్తుందని ఎవరూ ఊహించలేదు. పార్టీకెళ్ళేదాకా బాగానే ఉన్నాడు. ఈ హఠాత్పరిమాణానికి కారణం ఎవరికీ అంతుపట్టలేదు.

రవీంద్ర భుజం మీద చేయి వేసి పక్కకు తీసుకెళ్ళాడు మధు. సుధ కూడా అనుసరించింది. ఇద్దరూ ప్రశ్నార్థకంగా రవీంద్ర వేపు చూశారు.

రవీంద్రది మళ్ళీ అదే జవాబు ''నాకిష్టం లేదు.''

''ఎందుకు?''

''కారణం చెప్పాలా?''

''మరింత దూరం వచ్చాక కాదనడానికి ఏదో బలమయిన కారణం ఉండాలిగా..'' సుధ అంది.

''అయితే...వినండి'' ఆరోజు రాత్రి జరిగిన సంఘటన వివరంగా చెప్పాడు రవీంద్ర. ''పరాయి మగాడి ముందు..వలువలు విడిచిన ఆడదానికి విలువలు ఉంటాయా?''

ఫెళ్ళున నవ్వాడు మధు. ''ఈ విషయం నాకు ముందే తెలుసు. ఇది సరోజ..నీ విలువలకు పెట్టిన పరీక్ష. అందులో నెగ్గావు నీవు..''

ఈసారి ఆశ్చర్యపోవడం రవీంద్ర వంతయింది. ఏమీ అర్థం కాలేదతనికి.

మధు సెల్‌ఫోన్ తీసి ఏవో బటన్లు నొక్కి చెప్పాడు. ''నీకు యమ్‌యమ్‌యస్ పంపించాను. చూడు నీకంతా అర్థం అవుతుంది.''

రవీంద్ర తన ఫోన్‌లో మెసేజ్ చూశాడు. వీడియోలోలాగా అంతా క్లియర్‌గా కనపడుతోంది. తను మంచం మీద కళ్ళు మూసుకుని పడుకుని ఉన్నాడు. సరోజ లోపలికొచ్చింది. సరోజ చేతిలో చీర..దాన్ని మడతలు విప్పుతూ చేసిన శబ్దం..దానిని మంచం మీద పడవేయటం..ఇంకో చేతిలో ఉన్న లంగాను..బ్రాతో సహా మంచం మీద విసిరేసింది. కట్టిన బట్టల్తో బాత్రూంలోకెళ్ళి తలుపేసుకుంది. తను విసుక్కుని బయటకు నడవటం, కట్ అయింది.

రవీంద్రకంతా అర్థమయింది. అసలు సరోజ బట్టలు విప్పుతున్నట్టు తనకి భ్రమ కలిగించింది.

''అయితే..ఇందులో..సరోజ తప్పేం లేదన్న మాట'' అన్నాడు రవీంద్ర.

''సరోజ..చేసిన తప్పల్లా.. ఒక్కటే..నీ రెండో గ్లాసు బీరులో కొంచెం విస్కీ కలిపింది. అది కూడా మమ్మల్నడిగే''

''థాంక్ గాడ్'' మనసారా నవ్వాడు రవీంద్ర. ఆ నవ్వులో అతని అంగీకారం వినిపించింది.

★ ★ ★

రెండ్నెళ్ల తర్వాత...

వైభవంగా పెళ్ళి జరిగిపోయింది.

మొదటిరాత్రి....

రవీంద్ర గదిలోకొచ్చేసరికి మంచం మీద కూచుని ఉంది సరోజ. ఒళ్ళంతా దుప్పటి కప్పుకుని ఉంది.

''చలేస్తోందా? ఏ.సి.ఆపు చేయనా?'' అడిగాడు రవీంద్ర.

కాదన్నట్టు తల అడ్డంగా వూపింది.

''మరిదేమిటి?'' కప్పుకున్న దుప్పటి వేపు చూపిస్తూ అడిగాడు.

మరింత గట్టిగా దుప్పటి బిగించింది సరోజ.

''ఇది అవసరమా?'' అడిగాడు.

''ఇది తీసేస్తే మీరు...నన్ను వదిలేస్తారేమో? వలువలు..విలువలు అంటూ'' కొంటె సమాధానం.

## కొత్తదనం

**సినిమా అంటే సృజనాత్మకతకి అద్దం పట్టాలి. కొత్తదనంతో జనాన్ని థియేటర్ల వైపు పరుగులు తీయించాలి. అయితే ఇప్పుడు వస్తున్న చిత్రాలు అంతగా జనాదరణ పొందడం లేదు. తమ్మారెడ్డి భరద్వాజ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బుల్లెట్' ఈ వారంలో జనం ముందుకి వస్తోంది. శివబాలాజీ, సింధుతులానీ హీరో, హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం జనం బాగా ఆదరిస్తారని అంటున్నారు. కులశేఖర్ పాటలు అందర్నీ అలరిస్తాయిట. చూద్దాం! ఈ బుల్లెట్ జనం హృదయాల్లోకి ఎలా దూసుకుపోతుందో!**



రవీంద్రకు ఆమె కొంటెతనం అర్థమయిపోయింది. జవాబుగా చెప్పాడు. ''అది తీయకపోతే...ఇప్పుడు వదిలేస్తాను''

''వద్దు బాబూ...'' దుప్పటి పక్కకి గిరవాటేసింది. మంచం మీద నిటారుగా నిలబడి ఇప్పుడేమంటారన్నట్టుగా చూసింది.

తెల్లని చీరలో ఆమె అందాన్ని చూసి వివశుడైపోయాడు రవీంద్ర.

''మాటలకిది సమయం కాదు'' అంటూ ఆమెని పూర్తిగా ఆక్రమించుకున్నాడు రవీంద్ర.

వారిద్దరి ఆలింగన చుంబనాల మధ్య కాలం స్తంభించిపోయింది.

☆